
నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 13 ఆగస్టు 2024 | పేజీలు 8

## ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో శ్రీపోతురాజు సహిత పోలేరమ్మ తల్లి గ్రామోత్సవం సందర్భంగా ఒంగోలు జాతి రాష్ట్రస్థాయి ఎద్దుల ప్రదర్శన, బండ లాగుడు పోటీలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి విచ్చేసి పోటీలను ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, పోటీల నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం నేటి తరానికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కావ్య అన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెలగపూడి సచివాలయంలోని సీఎం చాంబర్‌లో సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్‌కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 ఫిర్యాదులు అందగా.. త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

– నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :



లోపల పేజీలో

## అదుపుతప్పి కారు బోల్తా

### ఇద్దరు వ్యక్తుల దుర్మరణం

## కట్టడి చేయకుంటే.. కష్టమే



**ఫోన్, టీవీలకు అతుక్కుపోతున్న చిన్నారులు**

**తల్లిదండ్రులు చొరవ చూపకపోతే అంతే !**

**ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉండాలంటున్న నిపుణులు..**



*మర్రిపాడు, మేజర్‌న్యూస్ :*

నెల్లూరు ప్రాంతానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి కుమారుడు 10వ తరగతి పరీక్షలు రాశాడు. నాలుగు నెలల కిందట తరచూ తరగతి గదిలో నిద్రపోతుండేవాడు. పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులను ఆశ్రయించగా.. రోజు రాత్రి 9.30 గంటలకే నిద్రపోతున్నాడని ఆలస్యంగా నిద్రలేస్తుంటాడని సమాధానమిచ్చారు. కొన్ని రోజుల తర్వాత అసలు విషయం బయటపడింది. ఆ విద్యార్థి తన స్నేహితులతో రోజు రాత్రి వేగంగా పడుకొని ఇంట్లో అందరూ పడుకున్నాక అర్ధరాత్రి సమయంలో లేచి ఎక్కువ జామున 4 గంటల వరకు ఫ్రీ ఫైర్ వంటి ఆటలు ఆడుతున్నారని తెలిసింది. ఆ తర్వాత ఉపాధ్యాయులు గెట్టిగా హెచ్చరించడం.. తల్లిదండ్రులు కూడా అప్రమత్తం కావడంతో అలవాటు తప్పింది. కావలి ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి 7వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు విపరీతమైన స్వేచ్ఛ ఇవ్వడంతో రోజంతా ఫోన్ టీవీతోనే కాలక్షేపం చేసేవాడు. వారంలో మూడు నుంచి నాలుగు రోజులు పాఠశాల కూడా వెళ్లేవాడు కాదు. ఏమైనా అంటే పెద్దగా కేకలు వేయడం, ఇంట్లో సామాన్లు చిందరవందర చేయడం చేస్తూ తల్లిదండ్రులకు పెద్ద సమస్యగా మారిపోయాడు. స్నేహితుల సూచనల మేరకు వేరే పాఠశాలలో చేర్పించారు. అక్కడ ఉపాధ్యాయుల చర్చలతో దారిలోకి వచ్చి రోజు స్కూలుకు వెళ్తుండేవాడు. దీంతో ఫోన్ టీవీ చూడటం కూడా 75శాతం వరకు నియంత్రించగలిగారు.

చిలిపి చేష్టలతో సందడిగా సాగాల్సిన బాల్యం గతి తప్పుతోంది. పిల్లలు ఎంత సేపు ఎలక్ట్రానిక్ పరికరాలకు అతుక్కుపోతున్నారు. చేతిలో ఫోన్లు ట్యాబులు టీవీ రిమోట్లతోనే రోజులో క్కువ కాలం గడుపుతున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కావడంతో ఈ పరిస్థితి ప్రతి ఇంట్లో కనిపిస్తోంది. దీని ప్రభావం పిల్లల మానసిక శారీరక ఆరోగ్యం పై పడుతోంది. 3 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో వీడియో గేమ్స్

-మిగతా 3లో

### అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే..

## చర్యలు తప్పవు

- నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలి
- రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

లోపల పేజీలో

### ఉపరాష్ట్రపతి పర్యటనకు

## పటిష్ట ఏర్పాట్లు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లా పర్యటనకు ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న భారత ఉప రాష్ట్రపతి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్

-మిగతా 3లో

# నూతన కమిటీ నియామకాన్ని వ్యతిరేకిస్తున్నాం

### శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం జీవితకాల సభ్యులు తన్నీరు వెంకట సుబ్బారావు

**నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి సంబంధించి జులై 31వ తేది ఏర్పడిన నూతన కమిటీ నియమకాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం జీవితకాల సభ్యులు తన్నీరు వెంకట సుబ్బారావు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ లైఫ్ మెంబరుగా రెండు దశాబ్దాలు కొనసాగుతున్నానని, కానీ ప్రస్తుత కమిటీ నియామకం ఎంతో బాధించిందన్నారు.



ఇది పూర్తిగా చట్ట విరుద్ధమైనదని, ఆలయ నిర్వహణకు ఏర్పాటు చేసుకున్న నియమావళికి పూర్తి భిన్నంగా జరిగిందన్నారు. దీనస్థితిలో ఉన్న ఆలయాన్ని గత చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది సభ్యులందరి సహకారం సక్రమంగా నిర్వహిస్తున్న ఆయనను పోలీసు సహకారంతో హౌస్ అరెస్ట్ చేసి, అర్హత లేని ఆర్యవైశ్య మహాసభ వారు నూతన కమిటీ ఏర్పాటు చేయడం చట్టవ్యతిరేకమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.1572 (24/10/2006) ప్రకారం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ఆర్యవైశ్యులైన ఆలయ కమిటీ సభ్యులు స్వతంత్రంగా నిర్వహించుకునే ఆలయంగా పరిగణించాలే కానీ, రాజకీయ ప్రమేయం ఉండకూడదన్నారు.

## డీబీఎస్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి డీబీఎస్ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. డిజిటల్ ఆవిష్కరణలో యువతదే కీలక పాత్ర అని తెలిపారు. యువజన దినోత్సవం మొదటి వేడుక 2000 సంవత్సరం ఆగస్టు 12న ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది యువత సమస్యలపై అవగాహన పెంచడానికి వారి హక్కుల కోసం సాధించడానికి, సామాజిక అభివృద్ధిలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఇది మంచి శుభ పరిణామమని తెలిపారు. యువత సమస్యల పరిష్కారం కోసం సెమినార్లు, వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నేటి యువత రేపటి ప్రపంచానికి రూపకర్తలని తెలియజేశారు. యువత దేశ అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ.. యువత కలలు మెరుగైన ప్రపంచానికి బ్లూప్రింట్ వంటివారని, సంకల్పం అభిరుచులతో యువత పర్వతాలను కదిలించవచ్చని వర్ణించారు. కార్యక్రమంలో కళాశాల ఏవో జి.రమేష్ బాబు, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై 2024 -25 ఏడాదికి సంబంధించి సోమవారం ఎంపీడీవో తోట వెంకటకృష్ణకుమారి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆర్థిక సంఘం జరుగుతుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు విడతలుగా నిధులు మంజూరవుతాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను గుర్తించి ప్రణాళికతో పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో తోట కృష్ణకుమారి మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర అంశాలపై గ్రామ సర్పంచులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెవెన్యూలో విలీనం చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో గ్రేడ్-2 గ్రామ రెవెన్యూ అధికారులుగా పని చేస్తున్న తమను రెవెన్యూ శాఖలో విలీనం చేయాలని సోమవారం సచివాలయ వీఆర్వోలు తహసిల్దారు ఎం.సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో తమకు కేటాయించిన జాబ్ కార్డు ప్రకారం విధులు నిర్వహిస్తూ, అదనంగా వ్యవసాయ, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల వారి విధులను కూడా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. తమను మాతృశాఖ అయిన రెవెన్యూకు కేటాయిస్తే ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు, రైతుల దరిచేరేలా కృషి చేస్తామన్నారు. స్పందించిన తహసిల్దారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు అంజాద్, వెంకట్, అనూష, దయానశ్రీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పని సర్దుబాటు కౌన్సిలింగ్ బహిష్కరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల స్థాయిలో జరిగిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు కౌన్సిలింగ్‌ను ఉదయగిరిలో ఉపాధ్యాయులు బహిష్కరించారు. అనంతరం ఎంఈవో-2 తోట శ్రీనివాసులుకు ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ చాలా అసంబద్ధాలతో కూడుకుందన్నారు. ఉపాధ్యాయ సంఘా ల చెప్పిన ఏ అంశాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ ప్రక్రియను అత్యవసరంగా చేపట్టిందన్నారు. విద్యాశాఖ నిర్ణయాన్ని నిరసిస్తూ.. పని సర్దుబాటు కౌన్సిలింగ్‌ను బహిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘ నాయకులు దస్తగిరి అహ్మద్, షేక్‌ఎండీ ఖాజా, రామిరెడ్డి, మీనిగ ఫణిరాజ్, నల్లబోతుల రామకృష్ణ, షబ్బీర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం బాపూజీ నగర్‌కు చెందిన గువ్వల సురేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య.. వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ నాయకులు తటవర్తి రమేష్, మదన్ మోహన్ రెడ్డి, శ్రీహరి నాయుడు, దేవరకొండ శ్రీను తదితరులు ఉన్నారు. కావలి పట్టణంలో ముసునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కండ్లకుంట మధుబాబు నాయుడు, రవి నాయుడు తల్లి రామమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముసునూరులోనే వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు టీడీపీ నాయకులు శ్రీహరినాయుడు, లింగం మాలాద్రి, బిట్రగుంట వెంకట్రావు, కిషోర్ రెడ్డి, మంద ప్రభాకర్, దేవరపల్లి శీను తదితరులు ఉన్నారు.

## తహసీల్దారును సన్మానించిన డీలర్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దారు ఎం.సుభద్రను సోమవారం కార్యాలయంలో మండలంలోని చౌకదుకాణాల డీలర్లు సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించి కార్డుదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని తహసిల్దారు సూచించారు. కార్యక్రమంలో చౌకదుకాణాల డీలర్లు ఖాదర్‌బాషా, ఏసుదాసు, ఫయాజ్, నాయబ్, ఆదాం, ఆరీపా తదితరులు పాల్గొన్నారు.

## 'హర్ ఘర్‌పై తిరంగా'పై విద్యార్థులకు అవగాహన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్‌పై తిరంగా కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ గడ్డంవారిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన కార్యక్రమంలో భాగంగా భారతీయ జాతీయ జెండాలో భారత దేశంలో ప్రజల ఆశలు మరియు ఆకాంక్షలను సూచిస్తుందని, ఇది మన జాతీయ చిహ్నమని, జాతీయ జెండా పట్ల సారత్రిక అభిమానం, గౌరవం, విధేయత కలిగి ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇది భారతదేశ ప్రజల భవోద్వేగాలు, మనసులో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, వకృత పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## జామాయిల్ నరికివేతకు అనుమతులు తప్పనిసరి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో రైతులు సాగు చేసిన జామాయిల్ నరికివేతకు అనుమతులు తప్పనిసరి అని తహసిల్దారు ఎం.సుభద్ర తెలిపారు. సోమవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ.. అసైన్డ్, సెటిల్మెంట్ పొలాల్లో సాగు చేసిన జామాయిల్ నరికివేతకు సంబంధిత వీఆర్వోకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు సాగు చేసిన జామాయిల్ చెట్లను కొంతమంది అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా నరికి అక్రమ రవాణా చేస్తుండడంతో పలువురి రైతుల ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఆమె తెలిపారు.

# నిర్లక్ష్యంతోనే ప్రమాదకర స్థాయిలో ప్రాజెక్టులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకుపోయినందున జరిగిన నీటి నష్టం 700 కోట్లు.. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణ లేనందున ఈ దుస్థితి ఏర్పడిందని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌టీపీ నాగశేషకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో మెయింటెనెన్స్ విస్మరించినందున అవి ప్రమాదకర స్థితిలోనే ఉన్నాయని, ఇప్పటికీ పలు ప్రాజెక్టులలో స్టాప్ లాక్ గేట్లు లేవని, అత్యవసర సమయంలో గానెట్రీ క్రేన్ పనిచేయడం లేదని, నెల్లూరు జిల్లాలోనూ కండలేరు డ్యాం, సోమశిల డ్యాం గేట్లు నియంత్రణలో లేవన్నారు. గానెట్రీ క్రేన్‌లు పనిచేయవని, సంవత్సరాల తరబడి సాధారణ మరమ్మత్తులకు నోచుకోని కారణంగా ఒక్కొక్క డ్యాంలో గేట్లు కొట్టుకుపోవడం జరుగుతుందన్నారు. తాజాగా తుంగభద్రా డాం 19వ గేట్ కొట్టుకొని పోవడం జరిగిందన్నారు. నాగార్జున సాగర్‌లో కుడి కాలువ 9వ నెంబర్ గేట్ కొట్టుకుపోవడం, పులిచింతల ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడం, అన్నమయ్య డ్యాం కొట్టుకోపోవడం లాంటి దురదృష్టకర సంఘటనలు జరిగాయన్నారు. గత ఐదు ఏళ్లలో మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వాలకు ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందన్నారు. 2009 సంవత్సరంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు శ్రీశైలం డ్యాం డౌన్ స్ట్రీమ్‌లో ఫ్లంజి పూల్ దెబ్బతిని



లోతైన గుంట పడిందని, ఈ గుంటను పూడ్చికపోతే భవిష్యత్తులో ఫ్లంజిపూలు గుంటలోతు పెరిగి శ్రీశైలం డ్యాం ఫౌండేషన్‌కు ప్రమాదం అని హెచ్చరించారు. 15 సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఫ్లంజిపూలు గుంట లోతు ఎంత కూడా ప్రభుత్వ అధికారులు అధ్యయనమే చేయలేదు. సోమశిల డ్యాం డౌన్ స్ట్రీమ్‌లో దెబ్బతిన్న అఫ్రాన్ డ్యామ్ గేట్లు పట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కండలేరు డ్యాం గేట్లు మొరాయించి ఉన్నాయని, కండలేరు డ్యాం మట్టి కట్టపై విచ్చలవిడిగా చెట్లు పెరిగి మట్టి కట్టను ప్రమాదకర స్థితికి తెస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో రోప్స్ చైన్ లింకులు ప్రతి సీజన్లో మారుస్తూ ఉండాలని, గేట్లకు తరచూ గ్రీజ్ పెడుతూ ఉండాలన్నారు. వీటికి నిధులు లేక అధికారులు మనమత్తులు చేయలేకపోతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వలన లక్షల కోట్ల రూపాయలు చేసే జలాశయాలు ప్రమాదకర స్థితిలోకి వెళ్లి దెబ్బతింటున్నాయన్నారు. లక్షల కోట్లు పెట్టుబడి పెట్టి డ్యాములు కట్టినప్పుడు వాటిని భద్రపరచడం, రక్షణ చర్యల కోసం మెయింటెనెన్స్ కొరకు కనీసం సిబ్బంది నియామకం కూడా చేయకపోవడం వలన డ్యాములు పటిష్టత కోల్పోతున్నాయన్నారు. లక్షల కోట్ల సంపద సృష్టించే ఉన్న డ్యాములు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కొత్త డ్యాములు కడతాం.. నదులు అనుసంధానం చేస్తాం.. అంటే ఉపయోగం ఉండదని, తుంగభద్ర డ్యాం గేట్ తిరిగి 65 టీఎంసీలు కదలి పాలవుతున్నాయని, అంటే 700 కోట్ల రూపాయల నీటిని వృధా చేస్తున్నామని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలోని అన్ని డ్యాములకు సాధారణ మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర సహకార బ్యాంకును తనిఖీ చేసిన సీఈవో



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకును జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకులోని లాకర్లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. బ్యాంకు సేవలు గురించి ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఏఎస్ పేట సహకార బ్యాంకు పరిధిలో ఇప్పటి వరకు వివిధ రకాల రుణాలు ఏడు కోట్లు మేర అందజేయడం జరిగిందన్నారు. అలాగే సుమారు మూడు కోట్ల వరకు డిపాజిట్లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తమ బ్యాంకు ద్వారా వ్యవసాయదారులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, హౌసింగ్ మార్ట్ గేజ్ రుణాలు, పొదుపు రుణాలు, విద్య రుణాలు, తదితర రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే డిపాజిట్ ద్వారా అత్యధిక వడ్డీ లభిస్తుందని సూచించారు. అలాగే చేతివృత్తుల పనికి సంబంధించి విశ్వధర్మ యోజన పథకం ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లల కలల సాకారం పథకం, కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీతో సోలార్ ప్రాజెక్టుకు రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొబైల్



బ్యాంకింగ్ ఫెసిలిటీ ఉందని తెలిపారు. త్వరలో యూపీఐ పేమెంట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తొలిసారిగా తమ బ్యాంకు నుండి కారు లోను అందజేస్తున్నామన్నారు. బ్యాంకు నుండి విరివిగా రుణాలు అందజేస్తామని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టడి చేయకుంటే కష్టమే..!



(మొదటి పేజీ తరువాయి)

యూట్యూబ్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడడంపై పెరుగుతున్న ఆసక్తి అనేక అనర్థాలకు కారణమవుతోంది. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చిన్నారుల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించకపోతే వారి భవితకు చేటు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తల్లిదండ్రులకు పిల్లల పెంపకంపై అవగాహన లేకపోవడంతో వారు కోరినవన్నీ ఇస్తూ.. అతి గారాబం చేస్తున్నారనే విమర్శలు మనస్తత్వ శాస్త్ర నిపుణులు నుంచి వినిపిస్తున్నాయి. మరోవైపు ఇంటికి సమీపంలో ఆడుకునేందుకు అవకాశం లేకపోవడం, కనీసం చదివే విద్యాసంస్థలో కూడా మైదానాలు కరువు అవడంతో పిల్లలు ఆటలకు శారీరక వ్యాయామానికి పూర్తిగా దూరమైపోతున్నారు. ఫలితంగా సమయం మొత్తాన్ని టీవీలు ఫోన్లతోనే గడిపేందుకు పరిమితం అవుతున్నారు. దీంతో కంటి సంబంధిత సమస్యలతో మానసికంగాను అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సాధించి ప్రత్యామ్నాయం చూపకపోతే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై మాల మహానాడు నిరసన




**నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో 'ఓ మాల మేలుకో.. నీ మనుగడ తెలుసుకో' అంటూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2004లో సుప్రీంకోర్టు ఐదు మంది జడ్జిలు వర్గీకరణను వ్యతిరేకించారని, ప్రస్తుతం మోడీ ఆధ్వర్యంలో ఏడు మంది సుప్రీంకోర్టు జడ్జిలతో చేసిన వర్గీకరణను కూడా ఏడు మందిలో ఒకరు వ్యతిరేకించారని తెలిపారు. ఈ వర్గీకరణను ఎస్సీ, ఎస్టీ అన్ని ఉపకులాలకు లబ్ధి చేకూరేలా పునఃపరిశీలించి సవరించడం లేదా నిలిపివేయడం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏంసి మార్కెట్ మాజీ చైర్మన్ యేసు నాయుడు, జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య, నాయకురాలు పద్మమ్మ, సుజాత, విజయనిర్మల పాల్గొన్నారు.

## సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో సోమవారం మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు చేపట్టాల్సిన చర్యలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, పంచాయతీల అభివృద్ధి తదితర వాటిపై అవగాహన కల్పించాలన్నారు. మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. శిక్షణలో భాగంగా రెండో రోజైన మంగళవారం గండిపాళెం గ్రామంలో గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. కాగా శిక్షణకు పలువురు సర్పంచులు డుమ్మా కొట్టగా, కొంత మంది బినామీ సర్పంచులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మల్లికార్జున, శిక్షకులు షేక్ కరీముల్లా, ఖాదర కరీముల్లా, పంచాయతీ కార్యదర్శులు నాగూర్‌బి, చంద్రశేఖర్, తేజ, ఆంజనేయులు, వీరేంద్ర, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉప రాష్ట్రపతి పర్యటన కార్యక్రమంను ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి కార్యాలయ కార్యదర్శి ఆమోదం పొందిన కార్యక్రమం మేరకు ఎక్కడా ఎటువంటి మార్పులకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు కు అవసరమైతే పక్క జిల్లాల నుండి సిబ్బందిని పిలిపించాలన్నారు. పోలీస్ కవాతు మైదానంలో మూడు హెలిప్యాడ్‌లను సిద్ధం చేయాలన్నారు. కాన్వాయ్ లోని వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండేవిధంగా, అదేవిధంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఉంచాలన్నారు. పోలీస్ కవాతు మైదానం నుండి ఉప రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెంకటాచలం మండలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో కార్యక్రమం ముగించుకుని తిరిగి పోలీస్ కవాతు మైదానం చేరేంత వరకు వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను భాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, డీఆర్వో లవన్న, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉప్పు జలాలు చెరువులకు వస్తున్నాయి..

# డీ బోర్లు తొలగించండి

**తహసిల్దార్‌కు నాలుగు గ్రామాల రైతులు విజ్ఞప్తి**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆక్వా రైతాంగం తమ లాభాల కోసం లోతైన డీ బోర్లు వేసి ఉప్పునీటి జలాలు ఉపయోగించుకుంటూ తదుపరి ఆ జలాలను ఇరిగేషన్ పరిధిలోని పంట కాలువలు ద్వారా చెరువులకు వదిలేస్తున్నారని దీని మూలంగా వ్యవసాయం చేసుకునే మెట్ట, మగాణి భూములకు ఆ నీరు ప్రవహించి వ్యవసాయం చేసుకోలేకపోతున్నామని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని డీ బోర్లు తొలగించాలని రైతులు రెవెన్యూ శాఖకు విజ్ఞప్తి చేశారు. సోమవారం బాధిత రైతులు తాసిల్దార్ బాలకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. రైతులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, దండు శ్రీనివాసులు, పార్టీలకతీతంగా జనసేన, బిజెపి నాయకులు విచ్చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మదేవం, వల్లూరు, మల్లూరు ,పంటపాలెం ,ముత్తుకూరు, రైతుల గ్రామాల రైతులు అధికారులను కలిసి సమస్యను వివరించారు. ఆక్వా రైతాంగానికి కామని అయితే వ్యవసాయం చేసుకోవాల్సిన రైతులు వీధిన పడుతున్నారని తెలియజేశారు. డీ బోర్లు తొలగించిన ఎడల రిలే నిరాహార దీక్ష చేస్తామన్నారు. ఈ విషయంలో వెనుకంజ వేయమని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు గణపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలోపు..

## ప్రజా సమస్యలను పరిష్కరించండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగులో ఉన్న ఫిర్యాదుల స్థితిగతులపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కారించాలని కమిషనర్ సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ -6, టౌన్ ప్లానింగ్-6, పబ్లిక్ హెల్త్-1, హౌసింగ్-8, మొత్తం-21 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపుతప్పి కారు బోల్తా







**ఇద్దరు వ్యక్తుల దుర్మరణం**

**శోకసంద్రంలో బూదవాడ**

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు మండలం బూదవాడ గ్రామ సమీపంలోని దోర్నాల-చత్తీస్గఢ్ జాతీయ రహదారిపై సోమవారం ఓ కారు అదుపు తప్పడంతో బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు అక్కడకు అక్కడే దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు మండలం బూదవాడ గ్రామానికి చెందిన శనివారపు శ్రీనివాసులరెడ్డి (30), రాజుపాలెం వెంకటేశ్వర్లు (29)లు కారులో ప్రయాణిస్తూ అదుపుతప్పడంతో తీవ్ర గాయాల పాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వీరిద్దరూ డ్రైవర్ సహాయంతో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇక ఇంటికి చేరుకోవడానికి అతి కొద్ది దూరంలోనే ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కారు అమిత వేగంతో వస్తుండగానే ఈ ప్రమాదం జరిగినట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనా స్థలంలో మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలకు అంతులేకుండా పోయింది. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటా



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు రైతులకు నిరంతరం కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. వరికుంటపాడు మండల తహసీల్దార్‌గా షేక్ మహమ్మద్ హుస్సేన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఎన్నికల బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఆర్డీవో గా కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా వరికుంటపాడు తహసిల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు ఘనంగా పలికారు. ఈ కార్యక్రమం రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యువకులకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** యువతీ యువకుల స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందులవారని, వారి జీవితం అన్ని తరాల వారికి అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానందుల వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ప్రభోదాలు నిత్య నూతనమని అన్ని తరాల వారికి, అన్ని వయసుల వారికి అనుసరణీయమన్నారు. ముఖ్యంగా యువతకు సానుకూల దృక్పథం అవసరమని, త్రికరణశుద్ధిగా నమ్మి కృషి చేస్తే సాధించాల్సిన లక్ష్యాన్ని చేరుకోవచ్చుననే వివేకానందుల వారి జీవిత పాఠం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, డిఆర్‌ఓ లవన్న, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై 2024-25 ఏడాదికి సంబంధించి గురువారం ఎంపీడీవో తోట వెంకట కృష్ణకుమారి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంఘం జరుగుతుందని ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు విడతలుగా నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు గ్రామపంచాయతీలో సమస్యలను గుర్తించి ప్రణాళికతో పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో తోట కృష్ణకుమారి మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీరు, వీధి దీపాలు తదితర అంశాలపై గ్రామ సర్పంచులకు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తోట వెంకట కృష్ణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు చల్లా



నూతన తహశిల్దారు సుధీర్‌ను సన్మానిస్తున్న తెలుగుదేశం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సోమవారం ఇటీవల నూతనంగా తహశిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వి.సుధీర్‌ను స్థానిక పట్టణ తెలుగుదేశం నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తహశిల్దారును శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేసి ఆత్మకూరులో బాధ్యతలు తీసుకోవడం సంతోషదాయకమని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. తమవంతుగా విధుల నిర్వహణలో సంపూర్ణ సహకారమందిస్తామని తహశిల్దారుకు తెలిపారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ప్రత్యేకంగా అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారని, ఆపనులన్నింటికి సహకరించాలని రవికుమార్‌రెడ్డి తహశిల్దారును కోరారు. ఆత్మకూరు పట్టణంలో, మండలంలో రెవిన్యూసమస్యలను పరిశీలించి చట్టపరంగా పరిష్కార చర్యలు తీసుకోవాలని తహశిల్దారును కోరారు. తప్పకుండా పరిశీలిస్తానని, రికార్డులు, హక్కుల ఆధారంగా చర్యలు తీసుకుంటానని, అందరి సహకారంతో తాను చిత్తశుద్ధిగా విధులు నిర్వహిస్తానని సుధీర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు కొత్తపల్లి రమేష్, మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు కంజుల పెంచలప్రసాద్‌రెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాయబ్, మున్నా, ముజీబ్, అనిల్, ఓంకార్, వెంకీ, మనోహర్, మహేంద్ర, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు మూడు లక్షలు నష్టపరిహారం ఇవ్వాల్సిందే



- ఏపీ జెన్కోను డిమాండ్ చేసిన బూడిదగుంట బాధిత రైతాంగం
- అండగా నిలబడిన సీపీఎం పార్టీ నేతలు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిదగుంట తెగిపోయిన కారణంలో నష్ట పోయిన వ్యవసాయ ఆక్వా రైతంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎకరాకు మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం ద్వారా చెల్లించాలని బాధిత రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సిపిఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తెలియజేస్తూ పెద్ద ఎత్తున వ్యవసాయ, ఆక్వా రైతులు ప్రాజెక్టు గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. బూడిదగుంట చుట్టూ ఉన్నటువంటి సమీప గ్రామాల ప్రజలకు 25 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బూడిదను భరిస్తున్న ప్రభావిత గ్రామాలను అక్కడినుంచి తరలించి పునరావాసం కల్పించాలన్నారు. బూడిద ప్రవాహంలో దెబ్బతిన్న భూములను ఏపీ జెన్కో స్వాధీనం చేసుకొని అధిక పరిహారాన్ని చెల్లించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. భూములు పోయి ఉన్న బాధితులకు ఏపీ జెన్కోలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రాజెక్ట్ అధికారులపై ఉందని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. పైనాపురం, దేవర దిబ్బ, మిట్టపాలెం, నేలటూరు, గ్రామాల ప్రజలు ఈ సమస్యను అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, టీపి గూడూరు మండల కార్యదర్శి వేగురు వెంకయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, పార్టీ ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి

▶▶ ఎస్సీ వర్గీకరణ తీర్పుపై ఫుల్ బెంచ్‌కి వెళ్తాం ▶▶ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పునర్ సమీక్షించాలని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు నగరంలోని స్థానిక విఆర్సి సెంటర్లో బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఓ మాల మేలుకో.. నీ మనుగడ తెలుసుకో అంటూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నల్లని బ్యాడ్జీలు ధరించి స్థానిక కలెక్టరేట్ వరకు సోమవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో మాలలు పూర్తిగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఫుల్ బెంచ్‌కి వెళ్తామని ప్రకటించారు. 2004లో సుప్రీంకోర్టు ఐదు మంది జడ్జిలు వర్గీకరణను వ్యతిరేకించారని, ప్రస్తుతం మోడీ ఆధ్వర్యంలో ఏడు మంది సుప్రీంకోర్టు జడ్జిలతో చేసిన వర్గీకరణను కూడా ఏడు మందిలో ఒకరు వ్యతిరేకించారని తెలిపారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.. మోడీ కనుసన్నల్లో వర్గీకరణ తీర్పు వచ్చిందన్న సందేహాలను వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకయ్య, బి.శరత్ కుమార్, బి.వేణు, గణేష్, గోపి, మహిళా నాయకులు పద్మమ్మ, సుజాత, విజయనిర్మలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యూత్ డే హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఇంటర్నేషనల్ యూత్ డే ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ సెట్నల్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య పాల్గొనిశ్రీ స్వామి వివేకానంద గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులు చేసి సుబ్బారెడ్డి స్టేడియం నుండి కరెంట్ ఆఫీస్ వరకు తిరిగి స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. క్రీడాకారులకు ఫుట్బాల్ కోపో హాకీ వాలీబాల్ క్రీడలను కొట్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సీఈఓ వై వెంకటయ్య, జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ అధికారి ఆర్కే ఎతిరాజు, నెహ్రూ యూత్ కో ఆర్డినేటర్ ఏ మహేందర్ రెడ్డి, జిల్లా క్రీడాపాధికారి సంస్థ క్రీడా శిక్షకులు, సిబ్బంది, క్రీడాకారులు, ఆశా వర్కర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సీఐను సన్మానించిన టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా సీఐగా బాధ్యతలు స్వీకరించిన గంగాధరరావును సోమవారం స్థానిక టీడీపీ నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువాలు, పుష్పనగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. శాంతిభద్రత పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాలు అదుపు తదితర విధుల్లో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని రవి కుమార్‌రెడ్డి సీఐకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులు నాయుడు, షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు కొత్తపల్లి రమేష్, మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు కంజుల పెంచల ప్రసాద్‌రెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాయబ్, మున్నా, ముజీబ్, అనిల్, ఓంకార్, వెంకీ, మనోహర్, మహేంద్ర, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతలిలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దొంతలి గ్రామంలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ కృష్ణ మాట్లాడుతూ.. ఏ దేశానికైనా యువతే శక్తి అని ప్రతి గ్రామంలో యువత డ్రగ్స్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. మన గ్రామాన్ని డ్రగ్స్ రహిత గ్రామంగా చేయాలని పేర్కొన్నారు. అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ హర్షద్ హుస్సేన్ గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులకోసం అధికంగా ఆశావహులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆశావహులు అధికంగానే కన్పిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిద నామినేటెడ్ పోస్టులను కూటమిలోని తెలుగుదేశంకు 60శాతం, జనసేన కు 30శాతం, బిజెపికి10శాతం ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయించిన విషయం తెల్సిందే. ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఇటీవల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి విజయానికి కృషి చేశారు. ఆయన ఎమ్మెల్సీ పదవిపై ఆశలుపెట్టుకున్నారని తెలుస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య నాయుడు మేనల్లుడు, నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరి నాయుడు అన్నివిదాల ఆనం విజయం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమించారు. ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి లభించగలదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మెటుకూరు ధనుంజయ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావించి వీలు కానందున విరమించుకొని ఆయనకు అభిమాన నేత ఆనం విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. ఆయనకు కూడా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మెన్ పదవి దక్కగలదని భావిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం నేతగా ఉన్న మాజీ మండలాధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి కూడా నామినేటెడ్ పదవి ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. అనాదిగా పార్టీలో ఉంటూ వివిద నియోజకవర్గాలకు పరిశీలకులుగా వ్యవహరించిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, అనాదిగా పార్టీకోసం తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇక మండలాల స్థాయిలో పార్టీలో వివిద స్థాయిల్లో ఉన్న నేతలు కూడా అత్యధికం గానే నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారని తెలుస్తోంది. దీర్ఘకాలిక ప్రధాన ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన నలిశెట్టి శ్రీధర్ కూడా ఓమోస్తర్ నామినేటెడ్ పోస్టు పొందగలరని భావిస్తున్నారు. బిజెపిలో సీనియర్లు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అధిష్టానం పార్టీకోసం కృషిచేసిన సీనియరన్ల జాబితాలు సేకరించిందని, పోస్టులకు ఎంపికలో ప్రాధాన్యతాక్రమం ఉంటుందని భావిస్తున్నారు. కొందరు నేతలు తమ బయోడేటాలను అధిష్టానానికి అందించారని కూడా తెలుస్తోంది. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో దాదాపు 100మంది నామినేటెడ్ చిన్నా,పెద్దా పదవులకోసం ఆశపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణ, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది.

# ముగ్గురు మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ముగ్గరి కుటుంబాల వారిని నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయల వంతున 30వేల రూపాయలను అందజేశారు. గత 15నెలలక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాను ఆరేడువందలమందికి ప్రతినిత్యంత ఉచితం అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా గత 8నెలలక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరధయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 8వవార్డుపరిధిలోని బొజ్జాసుబ్బారెడ్డి కుటుంబాన్ని, 11వ వార్డు పరిధిలో పాశం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, 16వ వార్డు పరిధిలోని



మురుగమ్మి మాలకొండయ్య కుటుంబాన్ని, 18వవార్డులోని సయ్యద్ ఆన్సర్‌బాషా కుటుంబాన్ని, 22వవార్డు పరిధిలోని శానంపూడి ఓబమ్మకుటుంబాని, 23వవార్డు పరిధిలోని గంగవరపు చౌదయ్య కుటుంబాన్ని కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కోటపాడులో దాత నిధులతో అంబేద్కర్ భవనం నిర్మాణం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు మజరా కోటపాడులో అదే గ్రామానికిచెందిన ఏఎస్‌పేట మాడల్‌స్కూల్ లెక్చరర్ గంధం వెంకటరామయ్య స్వంత నిధులతో ఒక అంబేద్కర్ భవనాన్ని నిర్మించారు. సోమవారం ఆభవనాన్ని దాతతోపాటు మహిమలూరు సర్పంచ్ పట్టెద చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రజల అవసరం కోసం ఈభవనాన్ని నిర్మించి సమావేశ మందిరంగా వినియోగించేలా దాత నిర్ణయించి స్వంత నిధులు వ్యయంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొని భవనదాతను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలసౌకర్యార్థం ఈ భవనం ఏంగానో వినియోగపడుతుందని పేర్కొన్నారు. న్యాయవాది నంగా ఓబులేశు రాజ్యాంగం, అంబేద్కర్ ఆశయాలు గురించి వివరించారు. రాష్ట్ర తెలుగు దేశం కార్యదర్శి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు పలువురు పాల్గొనగా ప్రముఖులు సిద్ధం సుధాకర్, సిద్ధం వెంకటేశ్వర్లు, ఎయిమ్ డివిజన్ కన్వీనర్ జూగుంట కొండయ్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగాల శ్రీహరి, శేషాద్రి, ఏఎస్‌పేట మండలానికి చెందిన పాణెం మాలకొండయ్య, పాణెం ధర్మయ్య, కొన్నిపాటి హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దావా పెంచలరావు, గంధం వెంకటరామయ్య, పట్టెద చంద్రశేఖర్‌లను నిర్వాహకులు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు.

# దళిత క్రైస్తవులు, ముస్లీంలకు ఎస్సీ హోదా కల్పించాలి : బిషప్ ఎండీ ప్రకాశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** దళిత క్రైస్తవులు ముస్లింలకు ఎస్సీ హొదా కల్పించాలని బిషప్ ఎండీ ప్రకాశం డిమాండ్ చేశారు. నెల్లూరు యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం క్రైస్తవుల శాంతియుత ర్యాలీని స్థానిక ఏబీఎన్ కాంపౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించాలి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతం పేరిట దళిత క్రైస్తవులకు సంక్షేమం, రక్షణ, ఉపాధి అవకాశాలను అడ్డుకోవడం భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అయిన మత స్వేచ్ఛ హక్కును హరిస్తుందని నెల్లూరు క్యాథలిక్ పీఠాధిపతులు డాక్టర్ ఎండి ప్రకాశం పేర్కొన్నారు. 1950 అడ్డదారిన వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని పేరా3 రాజ్యాంగ ఉల్లంఘనేనని, పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటం ప్రభుత్వ కర్తవ్యంగా ఉండాలన్నారు. దళిత క్రైస్తవ మహాసభ అధ్యక్షులు డాక్టర్ ఎలిషా కుమార్ కలివెల మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులకు ఎస్సీ హొదా విషయంపై జస్టిస్ రంగనాథ్ కమిషన్ అమలు చేయాలని, కులానికి మతానికి సంబంధం లేదని క్రైస్తవ ముస్లిం మతం పేరిట దళితులను అవకాశాలకు దూరం చేయటం అన్యాయం అన్నారు. జస్టిస్ బాలకృష్ణ కమిషన్తో కాలయాపన సరికాదన్నారు. హిందూ మతం లాగే క్రైస్తవ ముస్లిం మతాలలో కూడా వివక్షత ఉందన్నది నగ్నసత్యం అన్నారు. విఆర్ కాలేజ్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమైన క్రైస్తవుల ర్యాలీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రదర్శనగా కలెక్టరేట్ చేరుకోవడం జరిగినది. కతోలిక పీఠాధిపతులు, ర్యాలీ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కతోలిక గురువులు, పాస్టర్లు మటవాసులు, క్రైస్తవ సంఘ నాయకులు ర్యాలీలో నినాదాలతో నినదించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నేతలు ఫాదర్ వరప్రసాద్, వీజీ ఇన్నయ్య, ప్రిన్సిపాల్ యేసు రాజ్యం, ఏసు రత్నం, డా. ఊరందూరు సురేంద్రబాబు, రాజశేఖర్, సతీష్, రెవ డేవిడ్ దయాసాగర్, గడ్డం హనోక్, హృదయ కుమార్, ఆనంద్ పాల్, సునీల్, రాఘవ మోసస్, జోసఫ్, దాసు, ప్రభుకుమర్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం..



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీలో తగిన రికార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగార్జునసాగర్ తన కార్యాలయం బృందంతో పరిశీలించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ముత్తుకూరు గ్రామపంచాయతీ చేరుకున్న ఆయన స్థానిక సర్పంచ్ లక్ష్మి సమక్షంలో ఈ రికార్డులు పరిశీలన చేశారు. అధికారం బృందం అయినటువంటి మంగాపుర నాథ్, రాఘవన్, శ్రీనివాస్, రాజారావు, రాజబాబు, ప్రసాదరావు, మరో ముగ్గురు అసిస్టెంట్లు అదేవిధంగా డిఎల్‌పిఓ శ్రీనివాసరావు, సుస్మితా రెడ్డి తదితరులు సమక్షంలో రికార్డు పరిశీలన చేయించారు. పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయినట్లు, అదే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేరగా వాస్తవ విషయాలను గుర్తించి నివేదిక తయారు చేసే ప్రక్రియలో ఈ విచారణ సాగింది. విచారణ అనంతరం డిప్యూటీ కమిషనర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హయాంలో సమగ్రమైన సుపరిపాలన అందించే ప్రక్రియలో ఇక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో రికార్డులు పరిశీలిస్తున్నామని డిప్యూటీ కమిషనర్ అన్నారు. పంచాయతీ రికార్డుల పరిశీలన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి మూడు రోజుల్లో అందజేస్తామని డిప్యూటీ కమిషనర్ మేజర్‌న్యూస్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేషగిరి బాబు, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు పరిపుష్టిగా ఉంటేనే ప్రజలకు ప్రయోజనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలు పరిపుష్టిగా, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధిగా ఉంటేనే ప్రజలకు ప్రయోజనకరమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలమేరకు ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం ఇవోపిఆర్‌డి టి.ఉషారాణి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు 3రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి గాంధీజీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టంచేసేలా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పంచాయతీల్లో అనేక హక్కులు, విధులు పాలక వర్గాలకున్నాయని, బదలాయించబడ్డాయని, వాటిని చిత్తశుద్ధితో పాటించి అమలుచేస్తే గ్రామాల్లో మౌళికవసతులు సమకూరుతాయని, వ్యవస్థలు చక్కబడతాయని వేణుగోపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎండివో కె.శ్రీనివాసరావు, ఇవోపిఆర్‌డి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు పి.భాస్కర్, షేక్ షఫీ, సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణనిచ్చారు. తొలిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమానంతనం రాజీలేని సూత్రాలు, శిక్షణా తరగతుల లక్ష్యం, గ్రామ పంచాయతీ విధులుచ బాధ్యతలు, ఏపీ పంచాయతీరాజ్ చట్టం 1994 సెక్షన్ 45, 46, కామన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొసీజర్ సెక్షన్ 40,44 జివో నెంబర్ 227, జివో30లోని రూల్ నెంబర్ 40, 41, 42, జివో 70, జివో 410ల గురించి వారు వివరించారు. పారిశుధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణ, గ్రామపంచాయతీల పాత్ర, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్‌చట్టం



1994 సెక్షన్ 83నుండి 100, జివో138ల గురించి వివరించారు. చెత్తసేకరణ, పొడిచెత్తను వేరుచేయడం, వర్మికంపోస్ట్‌తయారీ, ప్రజలభాగస్వామ్యం, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, థీమాటికల్ జిపిడిపి తయారీ విధానం, గ్రామపంచాయతీలకు వివిద, కేంద్ర, రాష్ట్ర పథకాలద్వారా ఆర్థిక వనరుల లభ్యత, తదితర అంశాల గురించి సర్పంచ్‌లు, కార్యదర్శులకు సుదీర్ఘంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల సర్పంచ్‌లు సోమా కుమారి, సూరం ప్రసాద్‌రెడ్డి, చెరుకూరు చిన చెంచయ్య, బొలిగర్ల వెంకటేశ్వర్లు, రావిళ్ళ వెంకటేశ్వర్లు, పి.ఆదిలక్ష్మమ్మ, పి.రేవతి, పి.చంద్రశేఖర్, సోమవరపు వెంకటరమణారెడ్డి, కె.దొరసానమ్మ, ఎం.నరశింహులు, మాలెపాటి సతీష్‌చౌదరి, రామిరెడ్డి ఉషారాణి, చెలికా రమాహరిబాబు, అన్ని పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలు బహూకరణ : టీడీపీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పొదలకూరులోని రెవెన్యూ కార్యాలయం, సచివాలయాలు మండల పరిషత్ కార్యాలయాలకు టీడీపీ అధ్యక్షుడు తల చీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, ఉపాధ్యక్షుడు గంటా మల్లిఖార్జున యాదవ్, ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయు డు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు పొదలకూరులోని ప్రభుత్వ కార్యాలయా ల్లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపట్టాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి, అర చకాలు, దౌర్జన్యాలు రాజ్యమేలాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి సారథ్యంలో సర్వేపల్లిలో అభివృద్ధిని ఉరకలుపెట్టిస్తామన్నారు. మంత్రిగా కాకాణి ఏమి చేశారో ప్రజలకు తెలుసని అన్నారి. సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసీస్ కేంద్రం ఏర్పాటు కు తమ నాయకుడు సన్నాహాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రథంలో దూసుకుపోతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయ కుడు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, నాయకులు అక్కెం సుధాకర్ రెడ్డి, చిరంజీవినాయుడు కలగట్ల సందీప్, కృష్ణా, అలుపూరు శ్రీను వాసులు, అద్దంకి గిరినాయుడు, ఓబుల్ రెడ్డి, మస్తానమ్మ, వెంకటరమణ, నాగమల్లేశ్వర రావు, విజయ్ కుమార్ రెడ్డి, రెవిన్యూ, పంచాయతీ, సచివాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి : కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అంంచే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చిన అర్జీలే మళ్లీ మళ్లీ వస్తుంటే ఆ అర్జీదారుని విచారించి, సమస్య పరిష్కరించలేదని విచారణలో తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీని పరిష్కరించలేకపోతే పూర్తి కారణాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ అర్జీలు, రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించకపోతే చర్యలు తప్పవన్నారు. రీఓపెన్ అయిన ప్రతి కేసునూ విచారిస్తామన్నారు. రీఓపెన్ అర్జీల విచారణకు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజాపరిషత్ సిఇవోను నోడల్ అధికారిగా నియమించామని కలెక్టర్ చెప్పారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులు నోడల్ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డిటిసి చందర్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. పశువుల సమగ్ర సమాచారం అందించండి : పశువులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు అంంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పశుపెంపకందారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పశుసంవర్థకశాఖ రూపొంంచిన 21వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పశు గణన కార్యక్రమం సెప్టెంబర్ 1 నుండి డిసెంబరు 31 వరకు జరుగుతుందన్నారు. పశు సమాచారం పూర్తిగా అంంచడం ద్వారా అనేక పథకాల రూపకల్పనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పశు సంవర్థకశాఖ జెడి కోటేశ్వరరావు, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్‌వో లవన్న ఆవిష్కరించారు.

### జిల్లాలో ఘనంగా హర్ ఘర్ తిరంగా..

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గత కొన్ని రోజులుగా జిల్లాలో హర్‌ఘర్ తిరంగా పేరుతో ప్రతిరోజూ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆయనను కలసిన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిఒక్కరిలో దేశభక్తి పెంపొందేలా ర్యాలీలు, విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచనపోటీలు, మానవహారాలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలు తెలిపే ఫొటో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 17న భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. శాఖల వారీగా అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ఈనెలలో జిల్లాలో జరగనున్న ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు.

వైన్ షాపుల్లో మద్యం నిల్..

# బెల్ట్ షాపుల్లో మద్యం ఫుల్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విరువూరు గ్రామ పంచాయతీలో ఎక్కడ చూసినా బెల్టు షాపుల పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు మౌనంగా ఉంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన విరువూరు గ్రామపంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులు అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలతో తెల్లవారక ముందే మందు బాబుల చిందులు వేస్తున్నారు. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు గ్రామలలో బెల్టు షాపులు నడవడం మూలంగా తమ మద్యానికి బానిసై కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత మద్యానికి బానిసై మరణాలకు దిగుతూ నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్ట్ షాప్‌లో నిర్వహిస్తున్న కన్నెత్తి ఎక్సైజ్ శాఖ అధికారులు చూడకపోవడంతో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు పల్లె ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపుల నిర్వహణ చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు బెల్ట్ షాపుల నిర్వాహకులు మందు సీసాలు పై రూ.20 నుంచి రూ.30 అధికంగా వసూలు చేస్తూ దండుకుంటున్నారు. ఏది ఏమైనా ఎక్సేంజ్ శాఖ అధికారులు బెల్టు దుకాణాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపుల పై కఠిన చర్యలు తీసుకోవాలని యువత, ప్రజలు మద్యానికి బానిస కాకుండా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి, కార్యదర్శి అరుణ రెడ్డి గ్రామస్తులు ప్రభావతి, రత్తమ్మ, వెంకట లక్ష్మమ్మ, రవణమ్మ, సుశీల, వసుంధర కాంతమ్మ పాల్గొన్నారు.

# అనుభవంలోని భూములకు పట్టాలివ్వాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా మర్రిపాడు మండలం పల్లవోలు తిక్కవరం గ్రామాల రైతులు ఆత్మకూరు ఆర్డీఓని సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.



2014వ అప్పటి ఆర్థిక శాఖామాత్యులు మర్రిపాడు మండలం పల్లవోలు రెవిన్యూ విలేజ్ పరిధిలో ఉన్న భూమిలేని రైతులకు ఆ రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న సుమారు 500 ఎకరాలకు పైబడిన భూమిని అర్హత గల పేద రైతులకు పట్టాలుగా ఇచ్చేందుకు సిద్ధం చేశారు. అసైన్మెంట్ కమిటీ సమావేశం జరిగే లోపు ఎన్నికల నియమావళి వచ్చిన సందర్భంగా తయారైన పట్టాలను సంబంధిత రైతులకు ఇవ్వడం కుదరలేదు. అప్పటినుంచి వారికి కేటాయించిన పొలాలను వారే సాగు చేసుకుంటూ అనుభవించుకుంటూ ఉన్నారు. రామనారాయణ రెడ్డి మరల ఆత్మకూరు నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ఎంపిక కావడం దేవదాయ శాఖ మంత్రిగా ఉండడం ఆ గ్రామ రైతులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్ మూలి వెంగయ్య గంట లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి అప్పుడు జరిగిన విషయాన్ని చర్చించి సంబంధిత రైతులకు న్యాయం చేయమని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది గౌరవ మంత్రివర్యులు ఆత్మకూరు ఆర్డీవోతో ఈ విషయానికి సంబంధించి పరిశీలించి సంబంధిత రైతులకు వారికి కేటాయించిన భూములకు సంబంధించిన హక్కు పత్రాలను ఇవ్వాలని తెలియజేశారు. నాయకులు మూలివెంగయ్య గంట లక్ష్మీపతి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి ఆర్డీవోతో చర్చించారు. ఆర్డీవో విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన

- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యా వ్యవస్థ గాడి తప్పింది
- ఏపీ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది
- మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన నేపథ్యంలో ఇకపై ఉపాధ్యాయుల కొరత ఉండదు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గారి సారథ్యంలో ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్న డీఎల్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కళాశాల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకి విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె డీఎల్ఎన్ఆర్ కళాశాల వ్యవస్థాపకులు దొడ్ల లక్ష్మి నరసారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత చదువులకు ఇంటర్మీడియెట్ వారధి లాంటిదన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలు అమలు చేసే కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేపట్టామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యా రంగానికి పూర్వ వైభవం వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి, నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ఉపాధ్యాయుల కొరత ఉండదన్నారు. విద్యా బోధనతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలని అధ్యాపకులకు సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థలతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేయాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు క్రమ శిక్షణ చాలా అవసరమని, ఇంటర్మీడియట్లో తప్పటడుగులు పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులంతా కృషి, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. డిఎల్ఎన్ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాఘవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంఈఓ శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు ఏటూరి శివరామకృష్ణారెడ్డి, బుచ్చి మండల టీడీపీ రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, టీడీపీ నాయకులు పుట్టా సుబ్రమణ్యం నాయుడు, సుబ్బానాయుడు, కావలి వెంకటేశ్వర నాయుడు, మైనారిటీ నాయకులు బచ్చాబాయి, జనసేన నాయకులు మురళి, రాజేష్, కళ్యాణ్, బిజెపి నాయకులు మాధవ్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, కొండాపురం,దుత్తలూరు, వింజమూరు, సంగం, మనుబోలు, కడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# తృటిలో తప్పిన పెను ప్రమాదం

- పెగళ్లపాడులో తెగిన విద్యుత్ వైర్లు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పెగళ్లపాడు ఎస్సీ కాలనీలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా 33 కె.వి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయినప్పటికీ గ్రామస్తులు భయాందోళన చెందారు. ఇలా ఆ విద్యుత్ వైర్లు తెగి పడటం ఇది రెండోసారి అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు కాలనీలో ఉన్నాయని తెలియజేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. కాలం చెల్లిన విద్యుత్ వైర్లను తొలగించి కొత్తగా నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# 41వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి



- వైసీపీ నేతలు జబ్బలు చరుచుకొని బోల్తాపడ్డారు
- టీడీపీకి డివిజన్ ప్రజలు పట్టం కట్టారు
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 41వ డివిజన్లో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, స్కంద లేఔట్లో షుమారు 53 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ మరియు కల్వర్టు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 41వ డివిజన్లో తమకు పెద్ద ఎత్తున మెజారిటీ వస్తుందని ఇక్కడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారం చేసుకున్నారని కానీ ప్రజలు మాత్రం వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇక్కడ పెద్ద ఎత్తున మెజారిటీ ఇచ్చారన్నారు. 41వ డివిజన్ నగర కార్పొరేషన్‌కు శివారు ప్రాంతం. రూరల్ గ్రామాలకు 41వ డివిజన్ ముఖద్వారం. 41వ డివిజన్లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసించే ప్రాంతమని ఈ ప్రాంత అభివృద్ధికి నా శక్తికి మించి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ అభ్యర్థన మేరకు వచ్చే మూడు నెలల్లో 41వ డివిజన్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులను మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలూరు నాగేశ్వర రావు, మజ్జారి రామ కృష్ణ, రామయ్య, లక్ష్మయ్య, ఉచ్చురు సురేష్, వీరాచారి, సుతారం సురేష్, వెలిశెట్టి కమలాకర్, కామిశెట్టి శివ, నయంతుల్లా,చాట్ల రామారావు , సతీష్, బాలాజీ, ఈశ్వర్, ఆదోని వెంకటేశ్వర్లు, మొగల్ గౌసియా, జయచంద్ర, తంజావూరు వేణు, బాణాల వెంకటేశ్వర్లు, కందుకూరు వెంకటేశ్వర్లు, ప్రసాద్, కప్పులూరు కృష్ణ, మస్తానయ్య, గఫ్ఫార్, మందా పెద్ద బాబు, రాపూరు విజయలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రంగనాథ స్వామి దేవస్థానంలో శ్రీవారి పవిత్రోత్సవాలు

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు తేది 13.8.2024 మంగళవారం నుండి తేది 19.8.2024 సోమవారం వరకు శ్రీవారి పవిత్రోత్సవాలు నిర్వహించబడుతున్నాయని ఆలయ ఈవో, దేవస్థాన పాలక మండలి చైర్మన్, సభ్యులు సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో భాగంగా తేది 13.8.2024 మంగళవారం సాయంత్రం 6.00గంటలకు అంకురార్పణ, హోమం, తేది 14.8.2024 బుధవారం సాయంత్రం 4.30గంటలకు పవిత్రప్రతిష్ట, తిరుమంజనం, అధివాస పవిత్ర సమర్పణ, నిత్య హోమం, తేది 15.8.2024 గురువారం ఉదయం 7.30గంటలకు తిరుమంజనం, హోమములు, పవిత్ర సమర్పణ, సాయంత్రం 5.30గంటలకు గోపురోత్సవం, హోమములుతేది 16, 17, 18లలో ఉదయం 9.30గంటలకు హోమములు, సాయంత్రం 5.30 గంటలకు గోపురోత్సవం, తేది 19.8.2024 సోమవారం ఉదయం 9.30 గంటలకు హోమములు, సాయంత్రం 5.30గంటలకు గోపురోత్సవం, హోమములు, రాత్రి 9.00గంటలకు పూర్ణాహుతి తదుపరి తిరుమంజనం, శాత్తుమురై, తీర్థ ప్రసాద వినియోగం, మహా కుంభ ప్రోక్షణ జరుగును. కావున పై కార్యక్రమంలో భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు కోరారు.

# సాగరంలో రంగనాధన్ జయంతి వేడుక

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భారతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు షియాలి రామమృత రంగనాథన్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ వర్గీకరణలో ఆయన చేసిన సేవలు వివరిస్తూ పంచ సూత్రాలను తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీ ప్రసన్న, గ్రంథాలయ భాండాగారి దివానపు నారాయణరావు, బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

